క్లుప్తంగా

భక్తి శ్రద్ధలతో అనఘాష్టమి వ్రతం

కర్నూలు కల్చరల్: స్థానిక సూర్యనారాయణ స్వామి ఆలయంలో బుధవారం అష్టమి సందర్భంగా శ్రీ అనఘాష్టమి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ అనఘా దేవి సమేత అనఘస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయం మేనేజింగ్ ట్రస్టీ,ట్రస్టీ సభ్యులు పాల్గొన్నారు.

కురువ వివాహ పరిచయ వేదిక కన్వీనర్‌గా ఎల్లయ్య



ఎల్లయ్యను సన్మానిస్తున్న కురువ సంఘం నేతలు

కర్నూలు(అర్బన్): ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కురువ వివాహ పరిచయ వేదిక నూతన కన్వీనర్‌గా కె. నాగలాపురం గ్రామానికి చెందిన జి. ఎల్లయ్యను ఎంపిక చేసినట్లు సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు కె. కిష్టన్న, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పత్తికొండ శ్రీనివాసులు, ఎంకే రంగస్వామి తెలిపారు. బుధవారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ వివాహ పరిచయ వేదికను 1983 నుంచి నిర్వహిస్తున్నామన్నారు. గతంలో కన్వీనర్లుగా విశ్రాంత ఉపాధ్యాయులు లోకయ్య, నాగన్న వ్యవహరించారని, వారి స్థానంలో ప్రస్తుతం ఎల్లయ్యను ఎంపిక చేశామన్నారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్ ఎల్లయ్యను సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కత్తి శంకర్, టి. ఉరుకుందు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గుడిసె శివన్న, కోశాధికారి కేసీ నాగన్న, నగర అధ్యక్షుడు తవుడు శ్రీనివాసులు, నాయకులు బీసీ తిరుపాలు, ధనుంజయ, హరిదాసు, కె. నాగయ్య, ఓ పుల్లన్న, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

8న చిన్మయానంద మహరాజ్ జయంతి

కర్నూలు కల్చరల్: స్వామి చిన్మయానంద మహరాజ్ 108వ జయంతిని ఈనెల 8వ తేదీన నిర్వహిస్తున్నట్లు చిన్మయ మిషన్ బాధ్యులు స్వామిని సుప్రేమానంద సరస్వతి పేర్కొన్నారు. బుధవారం చిన్మయ మిషన్ వేసవి శిక్షణ శిబిరం విద్యార్థులు స్వామి చిన్మయానంద మహరాజ్ చిత్ర పటంతో వీఆర్ కాలనీలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్మయ ప్రభావళిలో చిన్నారులకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. నేర్చుకున్న అంశాలను 8వ తేదీన విద్యార్థులు ప్రదర్శిస్తారన్నారు.

నాటుసారా స్థావరాలపై దాడులు

కర్నూలు (టౌన్) : మునగాలపాడులో నాటుసారా స్థావరాలపై బుధవారం సెబ్ సిబ్బంది దాడులు చేశారు. సారా తయారీకి ఉపయోగించే 1000 లీటర్ల బెల్లం ఊటను, 25 లీటర్ల నాటుసారాను ధ్వంసం చేశారు. నాటు సారా విక్రయిస్తున్న అదే గ్రామానికి చెందిన షికారి రేష్మ, షికారి భాగ్యలక్ష్మిపై కేసులు నమోదు చేసినట్లు కర్నూలు సెబ్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

సెబ్ ఆధ్వర్యంలో నాకా బందీ

జిల్లా వ్యాప్తంగా సెబ్ స్టేషన్ల పరిధిలో బుధవారం నాకాబందీ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మద్యం, నగదు, ఇతర ఏవైనా వస్తువుల రవాణా, పంపిణీపై నిఘా ఉంచినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి రవికుమార్ వెల్లడించారు. ఆస్పరి మండలం యాటకల్లు వద్ద కారులో తరలిస్తున్న కర్ణాటక రాష్ట్రానికి చెందిన 60 బాక్సుల మద్యం పట్టుకున్నట్లు చెప్పారు. దాడుల్లో ఆలూరు సెబ్ ఇన్‌స్పెక్టర్ సోమశేఖర్, డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ నరసనాయుడు, ఇంటలిజెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

జి.శింగవరం ఎంపీటీసీ మృతి

కర్నూలు (సిటీ): కర్నూలు రూరల్ మండల పరిధిలోని జి.శింగవరం ఎంపీటీసీ సభ్యుడు ఎం.సవారన్న అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డిలు గ్రామానికి వెళ్లి సవారన్న కుమారుడు, ఎస్సీ సెల్ కార్యదర్శి ఆదాం, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు జెడ్పీటీసీ సభ్యులు ప్రసన్న కుమార్, మౌలాలి, జి.శింగవరం మాజీ సర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి, మహేశ్వరరెడ్డి, భూపాల్ రెడ్డి, హర్షరెడ్డి తదితరులు ఉన్నారు.

ఫ్యాన్‌కు ఓటేస్తే మరింత మేలు

- వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారంలో కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్

కర్నూలు (టౌన్): పేద వర్గాలకు మరింత లబ్ధి చేకూరాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి ఇంతియాజ్ అన్నారు. బుధవారం స్థానిక 48వ వార్డు పరిధిలోని కార్తీక్ హాస్పిటల్, అమీర్ హైదర్‌ఖాన్ నగర్‌లలో ఆయన మాజీ ఎమ్మెల్యే, కర్నూలు పార్లమెంట్ డిప్యూటీ రీజినల్ కో ఆర్డినేటర్ ఎస్వీ మోహన్ రెడ్డి తో కలిసి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి జగనన్న మ్యానిఫెస్టో ప్రతులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు సీహెచ్ మద్దయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సొంత గూటికి రంగరాజు

కర్నూలు నగరంలోని 25వ వార్డుకు చెందిన రంగరాజు తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన ఈయన మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీలో చేరాడు. ఇప్పుడు వైఎస్ జగన్ ప్రకటించిన మేనిఫెస్టో నచ్చి తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు సిట్రా సత్యనారాయణమ్మ, సీనియర్ నాయకులు గడ్డం రామక్రిష్ణ ఆధ్వర్యంలో కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి ఇంతియాజ్ సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు.

యువకులు చేరిక

నగరానికి చెందిన యువకులు బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. రాఘవేంద్రరెడ్డి, అన్సర్ బాషా, శ్యాంసన్‌రాజు, మండ భరత్ తదితరులు జిల్లా అధ్యక్షురాలు సిట్రా సత్యనారాయణమ్మ, పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి ఇంతియాజ్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రకటించారు.



అమీర్‌హైదర్‌ఖాన్ నగర్‌లో మహిళకు కరపత్రం అందజేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి ఇంతియాజ్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ

జగనన్న వెంటే జనం

పారదర్శక పాలన అందించిన జగనన్న వెంటే రాష్ట్ర ప్రజలు ఉన్నారని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి ఇంతియాజ్ సతీమణి సమీనా ఇంతియాజ్ అన్నారు. బుధవారం రాత్రి స్థానిక 24 వ వార్డు పరిధిలోని లక్ష్మీనగర్‌లో ఆమె జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్‌పర్సన్ విజయమనోహరితో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలతో మాట్లాడి ఓట్లు అభ్యర్థించారు. చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో ఒక్క మంచి పథకం అమలు చేశాడా అని ప్రశ్నించారు. అందుకే 2019 ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారన్నారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు మైనార్టీలు, మహిళలు, ఉన్నత వర్గాల్లోని పేదలకు జగనన్న పాలనలో ఎంతో లబ్ధి చేకూరిందన్నారు. ఎన్నికల్లో కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇంతియాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో సమీనా ఇంతియాజ్, కేడీసీసీబీ చైర్‌పర్సన్ ఎస్వీ విజయమనోహరి



ఇంతియాజ్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన రంగరాజు



పార్టీలో చేరిన యువకులు, మహిళలతో ఇంతియాజ్, సిట్రా సత్యనారాయణమ్మ

ప్రజల్లోకి జగనన్న మేనిఫెస్టో



సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి

- పార్టీ శ్రేణులకు వైఎస్సార్‌సీపీ ఉమ్మడి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి పిలుపు

కర్నూలు (టౌన్): అన్ని వర్గాల ప్రజల సంక్షేమ, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా వైఎస్ జగనన్న ప్రవేశ పెట్టిన 2024 మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకుపోవాలని వైఎస్సార్‌సీపీ ఉమ్మడి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కర్నూలు నియోజవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, వార్డు ఇన్‌చార్జీలు, ముఖ్య నాయకులతో బుధవారం సాయంత్రం స్థానిక ఓ హోటల్‌లో సమావేశమై మాట్లాడారు. పార్టీకి మీరే స్టార్ కాంపెయినర్లు అని, ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా ఆయనను గెలిపించుకునేందుకు వారంతా సిద్ధంగా ఉన్నారన్నారు. మూడు రోజుల క్రితం జగనన్న విడుదల చేసిన మేనిఫెస్టోకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. అమలు చేయగలిగే హామీలే ఇచ్చారన్నారు. పెన్షన్ల పెంపుతో పాటు అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్‌సున్నా వడ్డీ, వైఎస్సార్ ఆసరా, రైతు భరోసా వంటి అనేక పథకాల ద్వారా అందిచే సాయాన్ని పెంచారన్నారు. వీటిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అలాగే టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మోస పూరిత హామీలను ఎండగట్టాలన్నారు. 2014లో కూడా ఇలాగే హామీలు ఇచ్చి రైతులు, మహిళలు, నిరుద్యోగులను మోసం చేశారన్నారు. మళ్లీ ఆ పరిస్థితి రాకూడదంటే గత ఐదేళ్లుగా జనరంజక పాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీ సర్కారు ఓటు వేయాలని ప్రజలను కోరాలన్నారు. ఎన్నికల్లో అందరం కలిసి కట్టుగా పనిచేసి కర్నూలు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఇంతియాజ్, బీవై రామయ్యను గెలిపించుకుందామన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు సిట్రా సత్యనారాయణమ్మ, కర్నూలు అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులు ఇంతియాజ్, బీవై రామయ్య, పార్టీ సీనియర్ నాయకులు అహమ్మద్ అలీఖాన్ పాల్గొన్నారు.

చంద్రబాబువి అన్నీ అబద్ధాలే

కల్లూరు: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చెప్పేవన్నీ అబద్ధాలే అని జాతీయ మత్స్యకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెస్త శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు మత్స్యకారులను పట్టించుకోలేదన్నారు. రాజకీయ లబ్ధి కోసం నాలుగు సంవత్సరాల పదకొండు నెలల తర్వాత ఎన్నికల ముందు మత్స్యకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. సంప్రదాయ మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చేందుకు ఆంధ్ర యూనివర్సిటీ నుంచి త్రిసభ్య కమిటీ వేసి నిధులు విడుదల చేయలేదన్నారు. టీడీపీ మేనిఫెస్టోలో రూపాయి ఖర్చు చేయకుండా ఉత్త మాటలతో కడుపునింపే విధంగా ఉందన్నారు.

సంక్షేమ పాలనను గెలిపించుకుందాం

- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

ఓర్వకల్లు: ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా బ్రహ్మానందరెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఓర్వకల్లు మండలంలోని బ్రాహ్మణపల్లె, గుమ్మితం తండా, శకునాల, తిప్పాయపల్లె, హెచ్.కొట్టాల, గుట్టపాడు, ఓర్వకల్లు, కన్నమడకల గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో వారికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐదేళ్ల వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని తెలిపారు. 2019 సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి చూపించారన్నారు. మేలు జరిగి ఉంటేనే ఓటు వేయండని అడుగుతున్న దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్ అని పేర్కొన్నారు. చంద్రబాబు విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో నమ్మశక్యంగా లేదన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను మరోసారి మోసం చేయడానికి సిద్ధమయ్యారని విమర్శించారు. 2014 ఎన్నికల్లో ఆయన మాటలు నమ్మి రైతులు, పొదుపు మహిళలు నష్టపోయిన విషయం తెలిసిందే అన్నారు. మరోసారి ఆయన మాటలకు మోసపోవద్దని పిలుపునిచ్చారు.



కాటసానికి ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

సోలార్ ప్రభావిత గ్రామాల అభివృద్ధికి కృషి

సోలార్ ప్రభావిత గ్రామాలైన శకునాల, బ్రాహ్మణపల్లె, గుమ్మితం తండా గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్లు కాటసాని తెలిపారు. సోలార్ పరిశ్రమ కోసం భూములు కోల్పోయిన బాధితులకు న్యాయమైన పరిహారం చెల్లించామన్నారు.

ఎన్నికల నిర్వహణలో పీఓ, ఏపీఓల పాత్ర కీలకం

కర్నూలు (టౌన్): ఎన్నికల నిర్వహణలో పీఓలు, ఏపీఓల పాత్ర కీలకమని, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను పకడ్బందీగా చేపట్టాలని 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవ్‌తేజ ఆదేశించారు. బుధవారం స్థానిక వెంకటరమణ కాలనీలోని వెంకటేశ్వర స్వామి కల్యాణ మండపంలో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పీఓ, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఈవీఎం యంత్రాల సీల్ ట్యాగ్స్, వీవీ ప్యాట్, పేపర్ లోడ్, అడ్రస్ ట్యాగ్స్ సరిచూసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో చిన్న తప్పు లేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.



వీవీ ప్యాట్‌ల గురించి వివరిస్తున్న కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి

మోదీ ప్రభుత్వాన్ని ఓడించండి

- మేడే వేడుకల్లో వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు

కర్నూలు(సెంట్రల్): కార్మిక వ్యతిరేక మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఏ గఫూర్ పిలుపునిచ్చారు.బుధవారం మే డేను పురస్కరించుకొని కార్మిక, కర్షక భవన్‌లో సీఐటీయూ జెండాను ఆయన విష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..1926లో సాధించుకున్న కార్మిక చట్టాలను కూడా మోదీ మార్పు చేశారన్నారు. 44 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చారన్నారు. దీంతో 8 గంటల పనిదినాలను కోల్పోవాల్సి వస్తోందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండీ అంజిబాబు,ఉపాధ్యక్షుడు బి.రామాంజనేయులు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి.నిర్మల, సీఐటీయూ నగర అధ్యక్షులు నరసింహులు పాల్గొన్నారు. అలాగే సుందరయ్యభవన్‌లో సీఐటీయూ జెండాను ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కె.ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు.

ప్రత్యేక పుస్తక ప్రదర్శన...

ప్రజాశక్తి బుక్ హౌస్ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా ప్రత్యేక పుస్తక ప్రదర్శనను జిల్లా కార్యదర్శి ఎండీ అంజిబాబు ప్రారంభించారు. కార్మిక వర్గ చరిత్ర, కార్మికుల పోరాటాలు, సోషలిస్టు విప్లవాలుకు సంబంధించిన పుస్తకాలను ప్రదర్శనకు వచ్చినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో నాయకులు టి.నరసింహ, పానుగంటి చంద్రయ్య, విజయ్‌పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో...

మేడే సందర్భంగా ఐఎఫ్‌టీయూ నాయకులు తిరుపాలు, రాజేష్ ఆధ్వర్యంలో శకుంతల కల్యాణమండపం సమీపంలోని ఆటో స్టాండ్‌లో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోదీ మరోసారి గెలిస్తే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తారన్నారు.



సీక్యాంపులో జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ నాయకులు

మోదీని గద్దె దింపే వరకు నిద్రపోం...

ప్రధానమంత్రి నరేంద్రమోదీని గద్దె దింపే వరకు నిద్రపోమని సీపీఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ కర్నూలు డివిజన్ కార్యదర్శి వెంకట స్వామి, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క.భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నంద్యాల చెక్‌పోస్టు, సీక్యాంపు, గోకార్‌నగర్, పరిదెంపాడులలో కార్మిక జెండాలను ఆవిష్కరించారు.

కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

కార్మిక చట్టాలు, హక్కులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె.బాబురావు విమర్శించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు బతుకన్న అధ్యక్షతన వివిధ రంగాల్లో ప్రసిద్ధిగాంచిన మహోన్నత వ్యక్తులకు సన్మానించారు. కార్యక్రమంలో నాయకులుమాజీ ఎమ్మెల్సీ సుధాకరబాబు, డీసీసీప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ గుప్తా పాల్గొన్నారు.

నగరాన్ని అభివృద్ధి చేస్తా

కర్నూలు(సెంట్రల్) : తనను పాణ్యం ఎమ్మెల్యేగా గెలిపిస్తే కర్నూలు నగర మునిసిపల్ కార్పొరేషన్ పరిధి వరకు ఉన్న నగరాన్ని అభివృద్ధి చేస్తానని సీపీఎం జిల్లాకార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ అన్నారు. బుధవారం ఆయన పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కర్నూలు అర్బన్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జి.ఓబులు, జి.రామన్న, ఆనంద్‌బాబు, శేషయ్య, సాయిబాబా పాల్గొన్నారు.

నేడు ఉన్నత విద్యావకాశాలపై అవగాహన

కర్నూలు కల్చరల్: ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ, ఇంజినీరింగ్, పోస్టు గ్రాడ్యు యేషన్ వంటి కోర్సుల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు గురువారం ఉదయం 11 గంటలకు ఓల్డ్‌సిటీలోని శంకర మందిరంలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కంచి కామకోటి ఘటిక స్థానం చీఫ్ కో ఆర్డినేటర్ యామిజాల నరసింహ మూర్తి తెలిపారు. వివరాలకు 99126 262900, 73827 39999 నంబర్లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

బాబుకు ఓటేస్తే మళ్లీ చీకటి రోజులే

కర్నూలు సిటీ: పొరపాటున టీడీపీ అధినేత చంద్రబాబుకు ఓటేస్తే మళ్లీ పేదల జీవితాలు అంధకారమవుతాయని కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ విమర్శించారు. కర్నూలు అర్బన్ పరిధిలోని మునగలపాడు, మామిదాలపాడు గ్రామాల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేలు కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, ఎం.మణిగాంధీతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. చివరకు నిరుద్యోగ భృతి సైతం ఇవ్వలేదన్నారు. 2014 నుంచి 2019 వరకు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా వారి జీవితాలను నాశనం చేశారన్నారు. సంక్షేమ పథకాలు సైతం జన్మభూమి కమిటీలు సిఫార్సు చేసిన వారికే ఇచ్చారన్నారు.

ప్రతి ఇంటికీ లబ్ధి

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిందని సతీష్ అన్నారు. ఊరూరా సచివాలయాలు ఏర్పాటు చేసి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చారన్నారు. ఇలా ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టిన వైఎస్సార్‌సీపీ సర్కారును మరోసారి ఆశీర్వదించాలని కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా బీవై రామయ్యకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు ప్రసన్నకుమార్, మౌలాలి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ఏపీఎస్‌ఐడీసీ డైరెక్టర్ హనుమంతురెడ్డి, ఎస్సీ సెల్ కార్యదర్శి ప్రసాద్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నెహెమియా, సింగిల్ విండో ప్రెసిడెంట్ అమర్నాథ్‌రెడ్డి, ఈ.తాండ్రపాడు సయ్యద్, ఎం.ఉదయ్, భార్గవ్, సురేష్, ఎర్రన్న, సుభాకర్, కొత్తకోట మహబూబ్ బాషా, మురళీకృష్ణ, చైతన్య, అహ్మద్ అలీ, లక్ష్మన్న, బోయ శీను, దామోదర్ నాయుడు, భాస్కర్, వెంకటేష్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి డా.ఆదిమూలపు సతీష్‌కు హారతి ఇస్తున్న మహిళ

జగన్ అంటే నమ్మకం.. బాబు అంటే మోసం

వైఎస్ జగన్ అంటే నమ్మకమని..చంద్రబాబు అంటే మోసం.. కుట్రలకు బ్రాండ్ అంబాసిడర్ అని.. నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో ఉన్న చంద్రబాబు నాయుడు తన పాలనను చూసి ఓట్లు వేయండి అని అడిగే దమ్ముందా అని వైఎస్సార్‌సీపీ కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం కర్నూలు రూరల్ మండల పరిధిలోని ఉల్చాల, రేమట గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారానికి ఆయా గ్రామాల్లో భారీ స్పందన వచ్చింది. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు తీసుకొచ్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. మహాత్మాగాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా జగనన్న ప్రతి గ్రామంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలను ప్రజల ఇంటి వద్దకే చేర్చేందుకు వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. దేశంలో 12 రాష్ట్రాల్లో సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలను అమలు చేసేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించారన్నారు.